## క్లుప్తంగా

### పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందిస్తున్న బ్రహ్మేశ్వర్

ముధోల్: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు శుక్రవారం సుమారు రూ.10 వేల విలువైన విద్యాసామగ్రి అందజేశారు. స్థానికంగా ఉండే డాక్టర్ సరస్వతి ఆనంద్ పరివార్ మహరాజ్ 275 మంది విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### డీజీపీని కలిసిన మాజీ మంత్రి



డీజీపీకి మొక్క అందిస్తున్న ఐకేరెడ్డి

నిర్మల్‌టౌన్: తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### మైనర్లకు వాహనాలిస్తే కేసు



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సోన్: మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని సోన్ ఏఎస్సై సాజిద్ అన్నారు. శుక్రవారం మండలంలోని న్యూవెల్మల్‌లో గ్రామస్తులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ కల్గి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, అలాం, బ్లూ కోర్ట్ సిబ్బంది భాస్కర్, రవి తదితరులు ఉన్నారు.

### పంట వ్యర్థాలు తొలగింపు



పంట వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికులు

సాక్షి ఎఫెక్ట్..

లక్ష్మణచాంద: మండలకేంద్రం నుంచి ధర్మారం వెళ్లే ప్రధాన రోడ్డుపై లక్ష్మణచాందలో సోయా పంట వ్యర్థాలను పడేయడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీ నిపై ఈనెల 16న 'సాక్షి'లో వ్యర్థాలతో ఇబ్బందులు శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ సిబ్బంది శుక్రవారం పంట వ్యర్థాలను తొలగించారు.

### మిత్రుడి కుటుంబానికి అండ



బాండ్ అందిస్తున్న మిత్రులు

దస్తురాబాద్: బోర్‌వెల్‌పై పని చేసే మండల కేంద్రానికి చెందిన పిట్ల కృష్ణ.. ఆరు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి బోర్‌వెల్ సిబ్బంది, అతడి మిత్రులు కలిసి రూ.78,100 జమ చేసి అతని కుమార్తె పిట్ల దీపిక పేరిట బ్యాంకులో డిపాజిట్ చేశా రు. శుక్రవారం దస్తురాబాద్‌లో కృష్ణ భార్య భూలక్ష్మికి బాండ్ అందజేశారు. బోర్‌వెల్ యూనియన్ నాయకులు, మిత్రులు ఉన్నారు.

### జీవాలకు టీకాలు తప్పనిసరి

ముధోల్: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి బలిక్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో 300 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. జిల్లా పశువైద్య అధికారి బలిక్ అహ్మద్, పశువైద్యాధికారి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఏడీ రామచంద్రుడు పేర్కొన్నారు.

### క్షేత్రస్థాయి పాఠాలు

లక్ష్మణచాంద: విద్యార్థులకు క్షేత్రస్థాయి బోధనలతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఉపాధ్యాయుడు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పీచర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ నాలుగో తరగతి విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లి మొక్కలు ఆహారం తయారు చేసుకునే విధానం, ఔషధ మొక్కల గురించి వివరించారు.



గ్రంథాలయంలోని పుస్తకాలు

గ్రంథాలయంలో కుర్చీలు

తలుపులు లేని కిటికీలు

# పుస్తక పఠనం.. ఇబ్బందులే సమస్తం

- ముధోల్ గ్రంథాలయంలో సౌకర్యాలు కరువు
- అవస్థలు పడుతున్న పాఠకులు
- వర్షానికి తడుస్తున్న పుస్తకాలు

ముధోల్: మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న గ్రంథాలయం సమస్యలకు నిలయంగా మారింది. భవనం కిటికీలకు తలుపులు లేక వర్షపు నీరు లోనికి చేరి పుస్తకాలు తడుస్తున్నాయి. పాఠకులకు సరిపడా కుర్చీలు లేవు.. తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. పోటీపరీక్షల పుస్తకాలు లేకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించాలని పాఠకులు కోరుతున్నారు.

**1962లో ఏర్పాటు..**

మండల ప్రజలకు జ్ఞానం పెంపొందించేందుకు ముధోల్‌లో 1962లోనే అద్దె భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి తర్వాత సొంత భవనంలోకి మార్చారు. ప్రస్తుతం గ్రంథాలయంలో 8,600 పుస్తకాలు ఉన్నాయి. టేబుళ్లతోపాటు తొమ్మిది కుర్చీలు ఉన్నాయి. రోజు గ్రంథాలయానికి 20 మందికి పైనే పాఠకులు వస్తుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పుస్తకాలను గ్రంథాలయానికి అందించలేదు. పూర్తిస్థాయి లైబ్రేరియన్ లేకపోవడంతో గ్రంథాలయ నిర్వహణను ఔట్ సోర్సింగ్‌లో పద్ధతిన పని చేసే రికార్డ్ అసిస్టెంట్ శంకర్ చూసుకుంటున్నారు. ముధోల్‌తోపాటు బాసర, తానూరు గ్రంథాలయాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తుండటంతో అదనపు భారం పడుతోంది. తనకు ఏడు నెలలుగా జీతాలు రావడం లేదని ఆయన వాపోతున్నాడు.

**లైబ్రేరియన్‌ను నియమించాలి**



మండలకేంద్రంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్‌ను నియమించాలి. కిటికీలకు మరమ్మతులు చేయించి సరిపడా కుర్చీలు ఏర్పాటు చేయాలి. తాగునీటి సౌకర్యం కల్పించాలి. – విజయ్, పాఠకుడు, ముధోల్

**కొత్త పుస్తకాలు తేవాలి**



పోటీపరీక్షల పుస్తకాలు తీసుకొస్తే నిరుద్యోగులకు మేలు జరుగుతుంది. కథల పుస్తకాలు, తెలుగుతోపాటు ఇంగ్లిష్ దినపత్రికలు వచ్చేలా చూడాలి. మరుగుదొడ్లు నిర్మించాలి. – గణేశ్, పాఠకుడు, తరోడ

## దశలవారీగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: దశల వారీగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కుంటాల రైతువేదికలో 64 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. వెంకూర్ చెరువుకు మరమ్మతులు చేయించి సాగు నీరందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తహసీల్దార్ ఆడె కమల్ సింగ్, మాజీ ఎంపీపీ గజ్జారాం, బీజేపీ మండల కన్వీనర్ పసుల నవీన్, రమణారావు, వెంగల్‌రావు, అశోక్‌కుమార్, గజేందర్, శరత్ ఉన్నారు.

బాసర: మండలకేంద్రంలోని రైతువేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ పవన్‌చంద్ర, బీజేపీ మండలాధ్యక్షుడు సాయినాథ్ పటేల్, రమేశ్, సతీశ్‌రావు, బలగం శైలేష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 88 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించారు.



బాసరలో చెక్కు అందిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, తహసీల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ తెలంగరావు, ఆర్ఐ నారాయణ్‌పటేల్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, భూమేష్, లక్ష్మీనారాయణ, జి.శ్రీనివాస్, రమేశ్, పోతన్న, కిష్టయ్య తదితరులున్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని రైతువేదికలో 65 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు. ఆర్లి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందర్‌రావ్ పటేల్, తహసీల్దార్ భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావ్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, బోడ్కె సాయన్న తదితరులు ఉన్నారు.

## న్యాయమూర్తిపై దాడికి నిరసన

భైంసాటౌన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి సరికాదని.. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నందకుమార్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు అంబేకర్ సాయిచంద్, కత్తి బాబు, గణపతి, బీసీ సంఘం నాయకుడు పోశెట్టి తదితరులున్నారు.

సోన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఘటనను ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి అన్నారు. శుక్రవారం సోన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్ఐకి వినతిపత్రం అందించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాయన్న మాదిగ, గ్రామ అధ్యక్షుడు పోశెట్టి మాదిగ, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



సోన్‌లో ఆర్ఐకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

## సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

భైంసాటౌన్: గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళితే.. ప్రాణాల్ని రక్షించే సీపీఆర్ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని 108 ఈఎంటీ పూజారి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీపీఆర్ చేసే విధానం ప్రత్యక్షంగా వివరించారు. 108 పైలట్ గౌతం, ప్రిన్సిపాల్ శివరంజని, అధ్యాపకులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం సీపీఆర్ విధానంపై 108 టెక్నీషియన్ ఆనంద్‌కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 108 ఈఎంటీలు ఆనంద్‌కుమార్, సృజన్, పైలెట్లు సాయికిరణ్, రణవీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భైంసాలో అవగాహన కల్పిస్తున్న ఈఎంటీ లక్ష్మణ్

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం 108 ఈఎంటీ కృష్ణ, పైలెట్ అజార్ హుస్సేన్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఎం ఎంఏ గఫార్ తదితరులు ఉన్నారు.

## మూఢనమ్మకాలు నమ్మొద్దు

తానూరు: విద్యార్థులు మూఢనమ్మకాలు నమ్మకుండా శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఎంఈవో అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మ్యాజిక్ షో అబ్బురపరిచింది. టీఎస్ఎస్ కళాబృందం సభ్యులు తిరుమలగిరి సుధాకార్ మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ మ్యాజిక్ షో ప్రదర్శించారు. అనారోగ్యానికి గురైతే బాబాల వద్దకు వెళ్లకుండా ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శంకర్, మాధవ్‌రావ్, సుదర్శన్, రజినీకాంత్, శిరీష్‌కుమార్, సుజాతదేవి, లక్ష్మి, హెచ్ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన ఇస్తున్న సుధాకర్

## 'భీమన్నగుట్ట ప్రాంతాన్ని కాపాడాలి'

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దివ్యనగర్ సమీపంలో ముదిరాజ్‌లకు కేటాయించిన భీమన్న గుట్ట ప్రాంతాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని.. సదరు భూమిని కాపాడాలని ఆ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం గుట్ట ప్రాంతంలో పొక్లెయిన్ సాయంతో చదును చేయడాన్ని గమనించి అడ్డుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిశోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో హైకోర్టు ఉత్తర్వుల ద్వారా తమ ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలోనూ కొందరు భూమిని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు పట్టించుకోకుంటే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇందులో ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.



అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ముదిరాజ్ కులస్తులు

## 'కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు'

సారంగపూర్: కార్యకర్తలే పార్టీ పటిష్టతకు మూల స్తంభాలని.. వారు కష్టపడి పని చేస్తేనే పార్టీ క్షేత్రస్థాయిలో ముందుకెళ్తుందని బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రం సమీపంలోని కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను బీఆర్ఎస్ అధిష్ఠానం గుర్తిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, డాక్టర్ శోభాసు భాశ్‌రావు, జీవన్‌రావు, మధుకర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, భోజన్న, లక్ష్మణ్, గంగాధర్, రాజన్న, ప్రవీణ్, గజేందర్, దత్తురాం తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రాంకిషన్‌రెడ్డి

## సాంకేతికత వైపు పయనించాలి

కుంటాల: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు పయనించాలని ప్రిన్సిపాల్ ఎర్రాజ్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుంటాల ఆదర్శ పాఠశాలలో అటల్ థింకరింగ్ ఇన్నోవేషన్ సోహం అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో రోబోటిక్స్, సైన్స్‌పై శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఇన్‌చార్జి ఉపాధ్యాయులు గంగాప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజు

## ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

భైంసాటౌన్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం భైంసా డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడిగా గంగన్న, ప్రధాన కార్యదర్శిగా గరుడ సునీల్, ఉపాధ్యక్షుడిగా రామునాయక్, కార్యవర్గ సభ్యులుగా సునీల్, మారుతి, సుభాశ్ తదితరులను ఎన్నుకున్నారు. రెండేళ్లపాటు వీరు పదవిలో కొనసాగుతారని వారు పేర్కొన్నారు.

## జీయర్‌స్వామి తిరునక్షత్ర వేడుకలు



పాల్గొన్న భక్తులు

కడెం: మండల కేంద్రంలోని రామాలయంలో శుక్రవారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో చినజీయర్ స్వామి ముందస్తు తిరునక్షత్ర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో కొ ల్లూరి శ్రీనివాస్, మమత, చంద్రహాస్, పాలకుర్తి కృష్ణ, నగేశ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఈరోజు

**బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక**

లక్ష్మణచాంద: మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అండర్–14 బాస్కెట్‌బాల్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో అశోక్‌వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

**సామాజిక తనిఖీ**

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

**విద్యుత్ సరఫరా బంద్**

లోకేశ్వరం: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధి రాయపూర్ కాండ్లీలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఇసుక డంప్‌లు సీజ్

సాక్షి ఎఫెక్ట్..

ఖానాపూర్: ఖానాపూర్ పట్టణ శివారులోని పలు ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయమై ఈ నెల 17న శుక్రవారం సాక్షిలో 'ఇసుక దందా ఆపేదెవరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన తహసీల్దార్ సుజాత తిమ్మాపూర్ శివారులోని రెంకోనివాగు సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 16 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను మున్సిపల్ అధికారులకు అప్పగించినట్లు తహసీల్దార్ తెలిపారు.



ఇసుక కుప్పల వద్ద అధికారులు

## 'బీసీ బంద్ జయప్రదం చేయండి'

భైంసాటౌన్: స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 18న చేపట్టే రాష్ట్రబంద్‌లో అన్ని పార్టీల నాయకులు, సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.

ఖానాపూర్: రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఖానాపూర్ బీసీ జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతిభవనం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. నంది రామయ్య, బీసీ రాజన్న, కొత్తపెల్లి సురేశ్, ఆకుల శ్రీనివాస్, నిమ్మల రమేశ్, ఎ.నారాయణ, బీసీ రమేశ్, అడ్డగట్ల రాజన్న తదితరులు ఉన్నారు. బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మదిరె సత్యనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి రాజన్న, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ తెలిపారు.

సోన్: బంద్‌కు మండలంలోని అన్ని పాఠశాలలు, దుకాణ సముదాయాలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని బీసీ ఐక్యవేదిక నాయకులు కోరారు.

భైంసాటౌన్: రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బంద్‌కు మద్దతుగా పట్టణంలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ వద్ద ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

లక్ష్మణచాంద: బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు.

**బంద్‌కు బీజేపీ మద్దతు**

భైంసాటౌన్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఉంటుందని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు బీసీ సంఘాల బంద్‌కు తమ మద్దతు ఉంటుందని.. బంద్‌లో మండలాల వారీగా కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కుంటాల: బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. కుంటాలలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో జేఏసీ నాయకులు పడకంటి దత్తాద్రి, వెంకటేశ్, జక్కుల గజేందర్, సుదర్శన్ పటేల్, శరత్‌గౌడ్, రాజన్న, మహేందర్, మెల్ల సాయి, ప్రశాంత్, సాయి, రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**విద్యార్థులను కళాశాలకు పంపించాలి**

తానూరు: విద్యార్థులనుక్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని అధ్యాపకులు పోషకులకు సూచించారు. శుక్రవారం కళాశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నారని.. 65 శాతం హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్, అధ్యాపకులు రాజేందర్, విజయ్‌కుమార్, నరేశ్, ఇమ్రాన్, నరేశ్ ఉన్నారు.

**ఉత్తమ సేవలతోనే గుర్తింపు**

బాసర: అంకితభావంతో ఉత్తమ సేవలు అందిస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని బాసర ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ అన్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఉల్లెంగ ముత్యం, సభ్యులు బైరు రాజేశ్, కోటగిరి కృష్ణ, బి.సురేశ్, నవీన్, శ్రీధర్, రాజు, సోఫియా, వీణ, హారిక తదితరులు పాల్గొన్నారు.

**ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి**

తానూరు: లబ్ధిదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నసీరొద్దీన్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. సకాలంలో బిల్లులు చెల్లించేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించి క్లోరినేషన్ నీటిని గ్రామస్తులకు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో శివలింగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గుంతలు పూడ్చివేత**

ముధోల్: మండలంలోని తరోడా గ్రామం నుంచి ఎడ్‌బిడ్ వరకు రోడ్డు గుంతలమయంగా మారడంతో రాకపోకలకు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చించాల, వెంకటపూర్, ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్ తండా, చింతకుంట తండా గ్రామాల ప్రజల విన్నపం మేరకు ఎమ్మెల్యే రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం బీజేపీ నాయకులు నిమ్మ పోతన్న, దత్తాత్రి, భూమన్న, రాంచందర్‌రెడ్డి గుంతలు పూడ్చివేశారు.

**గురుకుల విద్యార్థుల ప్రతిభ**

సారంగపూర్: మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులం విద్యార్థులు అండర్–14, 17 విభాగంలో జిల్లాస్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. అండర్–14లో ఎస్.శ్రీనిధి, అండర్–17 పోటీల్లో ఎస్.ఆద్విత సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం గురుకులంలో ప్రిన్సిపాల్ సంగీత, పీఈటీ సుస్మిత, పీడీ సుప్రియ అభినందించారు.